
# వంశోద్ధారకుడు



కుర్చీలోంచి దిగ్గునలేచి మరోసారి అద్దంముందు నిటారుగా నిలుచున్నాడు రామనాథయ్య.

తను ముసలివాడా? అబ్బే! కనీసం నడుమయినా వంగందే! లోతుగా పీక్కు-పోయిన కళ్ళని ఇటింతలుచేస్తూ మరోసారి అద్దంలో తన ప్రతిరూపం చూసుకున్నాడు. రామనాథయ్య కీమారెందుకో తన ప్రతిరూపం ముసిలిగా కనిపించింది. ఒకసారి కళ్ళు తాటించి, భుజాన్నున్న జరీ కండువాతో నిలువుటద్దాన్ని క్రిందినుంచి మీద్దాకా రెండు మూడు మార్లు తుడిచి కండువాని జాగ్రత్తగా మడిచి కతంచుట్టూ అలంకరించుకొని మళ్ళీ అద్దంముందు నిలుచున్నాడు.

'ఛ' ఛ, కండువా సరిగా అమరలేదు. ఈమారు కండువాను భుజాలమీదుగా జాగ్రత్తగా వేసుకొని తనని తాను పరీక్షించుకున్నాడు. ఈమారు కండువా బాగుంది. తనకు తాను నవ్వుకున్నాడు. ప్రతిరూపమూ నవ్వింది, వికృతంగా?

ఛ, చ, ఇది తన రూపమేనా?

రామనాథయ్య మళ్ళీ నీరపడ్డాడు. తను ముసిలివాడేనేమో? ఎందుకైనా మంచిది మరోసారి నోరంతా తెరుచుకునేలా నవ్వాడు రామనాథయ్య. పై వరుసలో వరసగా మూడు పళ్ళులేవు. రామనాథయ్య గాభరాగా కొళాయి దగ్గరికి పరిగెత్తాడు. కొళాయి గట్టుమీద మరిచిపోయిన మూడు పళ్లూ వెకిలిగా నవ్వాయి. గబగబా వాటిని తగిలించుకొని, వెనక్కి పరిగెత్తాడు. ఈమారద్దంలో ప్రతిరూపం నిండుగా నవ్వింది. అక్కడక్కడా వెండి తీగల్లా మెరుస్తున్న మీసాలు, జారిన దవడలూ రామనాథయ్యని మళ్ళీ నీరసంలోకి దింపాయి.

తను నిజంగా ఇంత ముసలివాడా? దిగులుగా బుర్ర తడుముకున్నాడు. బట్టతలమీద పల్చపల్చగా ఉన్న వెంట్రుకల్ని పిచ్చిగా పీక్కు-న్నాడు.

తనని తానొకసారి పైనుంచి క్రింది దాకా చూసుకొని, చివరిసారిగా మళ్ళీ అద్దంలోకి చూశాడు రామనాథయ్య. ఈమారు ప్రతిరూపమెందుకో వయసుగా కనిపించింది. అవును శివకామయ్యన్నట్లు తనేమంత పెద్ద ముసలివాడేంకాదు. ఏదో అపభ్ర్యాద్ధం తప్ప! తనకేం? పెట్టుడు పళ్ళు ఎంత అందంగా కనిపిస్తాయని!

దేవులపల్లి గోపాలకృష్ణ

ఇకపోతే, బట్టతలా అది ఈ కాలంలో యువకులకే అందివస్తోంది. జుత్తు నెరవడమన్నది చిన్నవాళ్ళ దగ్గర్నుంచీ పరిపాటయిపోతే! అయినా తనకు మాత్రం ఏమంతగా జుత్తు నెరసిందని. ఏదో అక్కడక్కడేగా! తనకుమాత్రం వయస్సింకా యాభయ్యోపడైనా దాటందే. తన్ని తాను సమర్ధించుకున్నాడు రామనాథయ్య

అయినా అంతరాత్మెందుకో తనని ముసలి వాణ్ణనే ప్రేలత్తిచూపుతోంది. మళ్ళీ దిగులావరించింది రామనాథయ్యని. భారంగా పందిరిమంచంమీద పడుకున్నాడు.

తనింతకీ ముసిలివాడా? వయసువాడా? అన్న మీమాంసలో పడ్డాడు రామనాథయ్య ఎటూ తేల్చుకోలేక చికాకుపడిపోయాడు. ఆఖరికి తనలోని ఈ అశాంతి కంతకూ శివకామయ్యే బాధ్యుడని గట్టిగా తీర్మానించుకున్నాడు.

ఛ, ఛ. అతనెందుకు బాధ్యుడవుతాడు తనశ్రేయస్సుకోరేగద తనను మళ్ళీ పెళ్లి జేసుకోమని అతను ప్రోత్సహిస్తోంది. పాపం! శివకామయ్యకు తనంటే ఎంత గౌరవం. ఎంత భక్తి! అనుకున్నాడు మళ్లీ.

తనతో తన వంశ మంతరిస్తుంది. తనే తన వంశంలో ఆఖరివాడు. తనకా పిల్లలు లేరు. పదితరాలుదాకా తరగని ఆస్తుంది. ఇంత ఆస్తీ తదనంతరం ఏమవ్వాలి? తనే తన వంశంలో ఆఖరివాడాయెమరి! తనతోనే తనవంశం అంతరించాలా? ఇంత బ్రతుకూ బ్రతికి వంశోద్ధారకుడు లేకుండానే తన బ్రతుకంతమయి పోవాలా?

ఇలాంటి బెంగలతో కుంగిపోతున్న తనను శివకామయ్య సరిగ్గా సమయానికందుకుని, తనకు సలహాలనిచ్చి, ఉత్సాహపరచకపోయుంటే, తనేమయ్యేవాడు? ఇంకా తనలో మిగిలివున్న కొద్దిపాటి ఆశకూ శివకామయ్యే అండ.

"మీకేం రామనాథయ్య బాబూ! బంగారంలా ఉన్నారు. మిద్దెలూ, మేడలూ, తోటలూ, పేటలూ అన్నీ మీవేనాయె. లక్ష్మీ పుత్రులు ఇకపోతే వయస్సంటారా? మీరేమంత ముసలివారయ్యేరనీ? పూర్వకాలంవారు, చువ్వలా ఉన్నారు. మీకున్న ఆరోగ్యం ఈ కాలంలో ఏవయస్సులో ఉన్న వెధవకుందనీ! కాని బాబూ! ఇంత ఆస్తికి వారసుడంటూ లేకుంటే ఎంత వెలితిగా ఉంది చూడండి. మీకు ఒక్క వంశోద్ధారకుడులేడే అనుకున్నప్పుడు నామనస్సెంతో తరుక్కుపోతోంది. ఎన్నాళ్ళుగానో ఇంత ప్రసిద్ధి పొందిన మీవంశం, మీతోనే అంతరిస్తుందన్న విచారం నన్నెంతో కృంగదీస్తోంది. ఏమయినాసరే మీరు మళ్లీ పెళ్లిచేసుకోవాలి బాబూ! మీకోసం కాకపోయినా, మాకోసం. ఇన్నాళ్లుగా మేం నమ్ముకున్న ఈ వంశం కోసం. మీరు అవుననండి, రేపేపాటికల్లా బంగారంలాంటి సంబంధం కుదిర్చిపెట్టకపోతే నేను శివకామయ్యనేకాదు.

తననెంతో ప్రోత్సాహపరిచేవాడు శివకామయ్య. అతని మాటలెందుకో చాలా వరకు సమంజసమనిపించేవి తనకు.

తనకు మళ్ళీ పెళ్లి చేసుకోవాలని అంతగా పెద్ద కోరికేమీలేదు. కాని.... కాని.... తనవంశం నిలవాలి. తనపూర్వీకులపేరు ప్రతిష్ఠలు నిలవాలి. తను తన వంశాని కాఖరి వాడవకూడదు తనతోనే తన వంశమంతరించకూడదు. తనకు వంశో ద్ధారకుడు కావాలి తప్పకుండా కావాలి.... కాని ఎట్లా ?

మొదటి భార్యతో కాపురం తిన్నగానే సాగింది. కాని లాభం! దానికెన్నాళ్ళకూ పిల్లలు పుట్టలేదు. ఎన్నినోములు నోచింది; ఎన్నిదినాలు పస్తులుంటీ కాని ఫలితం ? పిల్లలు లేరన్న బెంగతోనే కళ్లుమూసింది మిత్రుల బలవంతంమీద రెండో పెళ్ళి చేసుకున్నాడు. అప్పటికే నలభయ్యో పడిలో పడ్డాడు తను. చిన్నది కదా అని తను కొంచెం గారంగా చూశాడు. ఎంతయినా కులుకు మితారి. రెండు సంవత్సరాలు కాపురం చేసిందో లేదో కాని తనకు తలవంపులుతెచ్చే పనులెన్నిమార్లు చేసిందనీ! చివరికేమయితేనేం: ఒంటిమీదున్న ఏడువారాల నగలతోసహా ఎవడితోనో లేచిపోయింది. పోలీసురిపోర్టిద్దామనుకున్నాడు. కాని ఇప్పటికే పరువు తక్కువ. ఇంకా బుద్ధితక్కువ పనెందుకని ఊరుకున్నాడు. పోతేపోయింది శనివిరగడయిందని నోరు నొక్కుకున్నాడు.

ఇప్పుడు మళ్ళీపెళ్ళి. మూడో పెళ్ళి. తనకిష్టమున్నా, లేకున్నా తప్పదు వంశోద్ధారకుడు కావాలి. తనవంశం నిలవాలి. ఈ మూడోపెళ్ళాంతో కాపురం ఎలా ఉంటుందో... ! అయినా తప్పదు

"సరే శివకామయ్యా! నీయిష్ట మొచ్చినట్టేకానీయ్ అమ్మాయి ఆస్థిపాస్తులూ అందచందాలూ నాకంత అవసరం లేదు చదువు సంధ్య లెలాఉన్నా అభ్యంతరం లేదు. కాని గుణం ప్రధానం. పరువుగా సంసారం గడిపితేచాలు. నాక్కావల్సింది నావంశోద్ధారకుడు వాడికొరకే ఈపెళ్ళి. కనీసం ఈమారయినా, నా ఆశఫలిస్తుందనుకుంటాను." నెమ్మదిగా తన అంగీకారం తెలిపాడు రామనాథయ్య ఒకనాడు.

శివకామయ్య సామర్థ్యం వృథాపోలేదు. అన్నట్టుగానే ఆమెన్నాడు సంబంధం! అమ్మాయిది అపూరే పేరు పార్వతి. అందమయినది. యౌవనంలో మిసమిస లాడుతోంది. బీదరికంలో పెళ్ళిచేయలేక, విధిలేక, ఆమెను రామనాథయ్య కియ్యడాని కంగీకరించారామె తల్లి దండ్రులు. కనీసం అమ్మాయేనా, ధనవంతురాలవుతుందనీ, సుఖపడుతుందనీ వాళ్ళాశ. ఆఖరి కెలాగయితేనేం, రామనాథయ్యకు వంశోద్ధారకుణ్ణి అందించడానికి పార్వతి జీవితం బలిపెట్టబడింది. పారితోషికంగా, శివకామయ్య కొడుక్కి, రామనాథయ్య ఆస్థి వ్యవహారాలు చూచేందుకుద్యోగం దొరికింది.

ఇంత ఆస్తుంది. ఇన్ని బంగళాలున్నాయి. ఏం చేసుకుంటాడు ఎలాగూ పిల్లలు లేరాయె తనని పెంచుకొంటె ఎంత బాగుండును అనుకొనేది పార్వతి చిన్నతనంలో. కాని ఎవరికి కూతురుగా పెంపకంవెళ్ళి ఆస్థి అనుభవిద్దామనుకొందో ఆయనకే అర్ధాంగై ఆయన ఆస్థి అనుభవిస్తానని పార్వతి కలలోనయినా అనుకోలేదు కాని ఎన్నాళ్లని తలి దండ్రులకు భారమై ఉంటుంది గనుక, చివరి కిలాగయినా, తలిదండ్రుల భారం తీరినందుకు, తృప్తిపడింది.

మొదటి సంవత్సరం అసంతృప్తిగా, దీర్ఘంగా గడిచిపోయింది. ఆస్థి వ్యవహారమంతా శేషగిరీ, శివకామయ్యలమీద వదిలేసి, తను పార్వతి సేవలకు పూనుకున్నాడు రామనాథయ్య. పార్వతి గర్భం ధరిస్తుందనీ, తనకు వంశోద్ధారకుణ్ణి ప్రసాదిస్తుందనీ, వెర్రి ఆశలతో, ఎదురుచూశాడు రామనాథయ్య. కాని తనకంతా చుక్కెదురే అయింది పార్వతి గర్భం ధరించకపోవడమంతా, పార్వతి తప్పే అయినట్టు భావించాడు, రామనాథయ్య. తనకి వంశోద్ధారకుడు లభించే సూచనలున్నాయా ? అదృష్టముందా ! - ఏమో ! మళ్ళీ రామనాథయ్యలో నీరసం తన్నుకొచ్చింది. బెంగతో క్రమ క్రమంగా కృశించిపోయాడు రామనాథయ్య.

రెండో సంవత్సరం రామనాథయ్య హృదయంలో అమృతం నింపింది పార్వతి గర్భం ధరించింది. రామనాథయ్య ఆనంద, వినోదాల్లో ఉక్కిరి బిక్కిరయ్యాడు చేయించని అర్చనల్లేవు. ఇయ్యని దానమంటూలేదు తనకు వంశోద్ధారకుడుదయించే అదృష్ట ఘడియలు సమీపించాయి. తన జీవితం ధన్యమవుతుంది. ఏమో మరి! మొగపిల్లవాడ్నే ప్రసవిస్తుందని నమ్మకమేమిటి ? పార్వతి మొగపిల్లవాడ్నే ప్రసవించాలని అందరి దేముళ్లనూ మొక్కుకున్నాడు. అయినా మనసులో ఆందోళన తగ్గలేదు ఆఖరికి శివకామయ్య "గ్యారంటీగా మీకు, అబ్బాయిగారే పుడతారు, రామనాథయ్య బాబూ" అనే దాకా రామనాథయ్యలో ఆందోళన తగ్గలేదు.

నెలలు నిండాయి. పార్వతి సుఖంగా ప్రసవించింది. రామనాథయ్య కోలాహలాని కంతులేదు. తనకు వంశోద్ధారకుడుదయించాడు తనవంశంనిలబడుతుంది. తన పరువు కాపాడబడింది. పార్వతి దేవతలా కనిపించింది రామనాథయ్యకు. నిలువెల్లా బంగారంతో నింపేశాడు పార్వతిని.

బారసాల ఘనంగా జరిగింది తన వంశోద్ధారకుణ్ణి అందరికీ చూపించి మురిసిపోయాడు రామనాథయ్య. ఇల్లంతా కలకల్లాడుతోంది. తోరణాలు, లైట్లు, బాజాలూ, ముత్తైదువుల పట్టు చీరల రెపరెపలూ, ఇల్లు స్వర్గంలా ఉంది. ఆనందం వల్ల రామనాథయ్య మతి, మతిలో లేదు.

"అచ్చు తల్లిపోలికే, ఎంచక్కా ఉన్నాడమ్మా!" అమ్మలక్కలు ఆశ్చర్యం ప్రకటిస్తూ అభినందిస్తున్నారు.

"నిజంగా బాబుది మీపోలికే రామనాథయ్య బాబూ! వంశోద్ధారకుడికి మీపోలిక కాకుంటే ఇంకెవరి పోలికొస్తుందనీ" శివకామయ్య పొగడకి, ఆనందంలో ఉక్కిరిబిక్కిరయి నోట మాటరాక, కంట నీరు కార్చేస్తున్నాడు. రామనాథయ్య పార్వతి, గుంభనగానవ్వి ఊరుకుంటోంది,

సద్దు మణిగింది. వచ్చినవారంతా, ఒక్కొక్కరే తిరిగి వెళ్ళిపోయారు. క్షణం

(తరువాయి 28 వ పేజీలో)

రావడానికి వీలుండదు.... నువ్వు వెళ్ళేటప్పుడు ఉషకి తాళముచెవి యిచ్చేయి" అన్నాడు రంగబాబు.

అట్లాగేలే!.... తర్వాత అన్ని సంగతులు ఆలోచిద్దాము. ముందు బండి తెస్తాను! అంటూ దాసు బయటకు నడిచాడు. రెండు నిముషాలలో బండివచ్చింది.

ఉష దాసునుద్దేశించి "మళ్ళా హోటలు భోజనము దేనికి! అభ్యంతరం లేకపోతే మీవని అయ్యేంతవరకు యిక్కడే వుండి పోవచ్చుగా!" అంది.

"అబ్బే! మీ కెందుకండీ శ్రమ!" అన్నాడు దాసు మొహమాటముగా.

"శ్రమేంలేదు. అదొక మహద్భాగ్యముగా భావించుకుంటాను." అంది ఉష.

దాసు ఏం చెప్పలేకపోయాడు. రంగబాబు చాలా ఆశ్చర్యపోయాడు.

తప్పకుండా, వారిని సాగనంపిరండి, మీకోసము ఎదురుచూస్తుంటాను, అంది ఉష.

రంగబాబునీ అతని కుటుంబాన్ని సాగనంపి తన హోల్డాలు తీసుకుని ఉష ఇంటికి వచ్చేసాడు దాసు.

[సశేషం]

## ★ గతస్మృతులు ★

(24వ పేజీ తరువాయి)

"ఏమంటారు? మీ తండ్రి కూతుళ్ళు ఒకమాటేగా.... వాడుపల్లెటూరి గబ్బిలాయట....పాత చింతపండట"

"చూడమ్మా! బావ చిన్నప్పుడు అలా ఉండేవాడుకాదూ! బావని చూడకముందు ఆమాటలనే దాన్నిగాని ఇప్పుడు అంటున్నానా"

"అయితే మరి వాడికి వంకేమిటే! డాక్టరీ చెయ్యాలనా...."

"ఏమోనమ్మా! పరీక్ష పాసవగలనేమోగాని డాక్టరు సీటు వచ్చే మార్కులు రావమ్మా!"

"అయితే ఏం చేయాలని"

"నీవే చెప్పు.... ఎలాచేయమంటే అలా చేయమంటే అలా చేస్తాను"

"అ.... చేస్తావుకూడా. - నా మాటంటేనే నీకూ మీ నాన్నకూ లక్ష్యంలేదు"

"పోమ్మా! బిడ్డకి తల్లి మాటంటే ఎందుకు ఇష్టం ఉండదు. చెప్పు.... ఏం చేయమంటే అది చేస్తాను."

"అయితే బావని పెళ్ళిచేసుకుంటావా?"

"నీ యిష్టమమ్మా...." అంటూ తల్లి ఒడిలో తలదాచుకుంది రాధ!

సుబ్బలక్ష్మి విషయం వ్రాసిన కవరులో రాధ విషయం వ్రాసి పంపారు, కూతురిలో మార్పుకు కారణం ఏమిటా అని ఆలోచించుతూ పరంధామయ్యగారు. తర్వాత నూతన అధ్యాయంలో ప్రవేశించింది రాధ. సంసార జీవితం ఒడుదుడుకులు లేకుండా హాయిగా వెళ్ళిపోయింది.

బావకి తనంటే ఎంత ప్రేమని....తను కోరిన వస్తువు ఎంత కష్టమైనా సాధించి తేస్తాడు బావ, తండ్రిని పోలిన తన బాబు.... నాన్నని అమ్మని మరపించే అత్తయ్య మామయ్యలు....

భుజాలపై చేతులు పడేసరికి ఆలోచనా మాల తెగిపోయింది, ఉలికిపడి తలెత్తింది "దేవిగారేదో దీర్ఘాలోచనలో ఉన్నారే...." అంటూ ముఖాన్ని తనవైపు తిప్పుకున్నాడు మధు.... "ఏం లేదు...." అంటూ నవ్వేసి అతని కౌగలిలో కరగిపోయింది రాధ.

---

## వంశోద్ధారకుడు

(12వ పేజీ తరువాయి)

క్రితం కోలాహలంగా ఉన్న ఇంట్లో నిశ్శబ్దం తాండవమాడుతోంది.

ఆకాశంలో చంద్రుడు నిర్మలంగా ప్రకాశిస్తున్నాడు. వెన్నెల, వెలుగును పెరట్లో పరచుకుంటోంది. సన్నజాజి పందిరి మీదిగా సువాసనలు గాల్లో లీనమవుతున్నాయి.

జాజి పందిరి నీడలో వెన్నెల చల్లదనంతో శేషగిరి ఒడిలో పరిగిపోతూ" అంతా నీ పోలికే ఆ కళ్ళూ ఆ ముక్కూ" అంటోంది పార్వతి, శేషగిరిచెవిలో. 'అంతా, నీ చిలిపితనమే అబ్బింది బాబుకు' శేషగిరి పార్వతి ముక్కు నులిమాడు.

"ముసిలాయనంతా తన పోలికే అనుకుంటున్నాడు." పార్వతి నవ్వింది.

"ఇంకా నయం, ఎలా అనుకున్నాడు తన పోలికని?"

"పోలికెవడిదయితేనేం గిరీ, ఆయనక్కావల్సింది వంశోద్ధారకుడు, ఇయ్యాల్సింది నేను. ఆయన కోరిక నెరవేరింది. ఆయనకు సంతృప్తి లభించింది. ఆయన్ని నేనుమోసం చేసానంటావా?.... ఆయన్నిలా మోసగించుండకపోతే, ఆయనకి జన్మలో వంశోద్ధారకుడు లభించి ఉండేవాడు కాదు. ఎవరిపోలికయితేనేం ఆయనకు వంశోద్ధారకుడు" పార్వతి మెల్లిగా నవ్వింది.

"ఛ, ఛ ఎందుకలాగనుకుంటావ్ పారూ! ఎంతయినా గడుసుదానివి, బాబుకి గిరిధర్ అని పేరుపెట్టి నా మీద అభిమానాన్ని చూపుకున్నావ్" శేషగిరి కళ్ళు ఆనందంతో మెరిసాయి.

తనకు వంశోద్ధారకుడుదయించాడు. వంశం నిలబడింది తన గౌరవం దక్కింది, అంతా శివకామయ్య, సబహో సహాయాలు. నిజంగా పార్వతి దేవత. తనకు వంశోద్ధారకుణ్ణిచ్చింది. అమాయకుడు రామనాథయ్యకు ఆత్మ సంతృప్తి మిగిలింది.

పందిరి మంచంమీద గురకపెడుతున్న రామనాథయ్య బొజ్జమీద వంశోద్ధారకుడు చిరునవ్వు ముఖంతో ప్రపంచంతోని సంబంధం లేనట్టుగా ప్రశాంతంగా నిదురిస్తున్నాడు.

పెరట్లో జాజిపందిరి నీడలో శేషగిరి ఒడిలో పార్వతి కళ్ళు అరమూతలు పడుతున్నాయ్.

—:O:—